08ATP27_08ATP27.qxd 19-12-2025 PM 10:48 Page 1



# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అధికారులు దృశ్యం

**పుట్టపర్తి (కలెక్టరేట్), డిసెంబర్ 19, ప్రభాతవార్త**

శ్రీసత్య సాయి జిల్లా కొత్త చెరువులో లో ఈనెల 23న నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి తెలియజేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెడబల్లి నందు నిర్వహించిన ఓ కార్యక్రమంలో జాబ్ మేళా పోస్టర్ లను పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డిల చేతులమీదుగా విడుదల చేశారు. ఈ మెగా జాబ్ మేళా నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో, సుమారు బహుళ జాతీయ 20 కి పైగా కంపెనీలు హాజరు కానున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆధ్వర్యంలో డిసెంబర్ 23, 2025 వ తేదీన మంగళవారం ఉదయం 900 గంటలకు శ్రీ శివ సాయి డిగ్రీ కళాశాల, కొత్తచెరువు, నందు ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఏదైనా డిగ్రీ , ఏదైనా బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈమెగా జాబ్ మేళా లో ఎంపికైన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందన్నారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో రావాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు , +91 99666 82246, +91 79815 41994 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ , జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి బండ్ల హరికృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటరమణపల్లిలో... రెండు ఇళ్లలో చోరీలు

**- రూ.56 వేల నగదు, 20 గ్రాములు బంగారం, వెండి కాళ్లపట్టీలు అపహరణ - సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ శేఖర్, ఆధారాలు సేకరించిన క్లూస్ టీం**



చోరీ సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ

**గోరంట్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని వెంకటరమణపల్లి గ్రామంలో శుక్రవారం పట్టపగలు ఇద్దరు అన్నదమ్ముళ్ల నివాసంలో ఏకకాలంలో చోరీలు జరిగిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో గ్రామానికి చెందిన శ్రీరాములు నివాసంలో 50 వేలు నగదు, అలాగే ఆయన అన్న రంగప్ప నివాసంలో 20 గ్రాముల బంగారం, ఒక జత వెండి కాళ్ల పట్టీలు, 6 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు తెలియజేశారు. దీంతో రంగంలో దిగిన గోరంట్ల సిఐ బోయ శేఖర్ తన సిబ్బందితో పాటు పుట్టపర్తి నుంచి క్లూస్ టీం రప్పించి సంఘటనా స్థలంలో ఆధారాల కోసం అన్వేషించారు. శ్రీరాములు మరియు రంగప్ప కుటుంబీకులు రోజువారి తరహాలో శుక్రవారం ఉదయం వ్యవసాయపనుల కోసం వెళ్లిన సందర్భంలో ఏకకాలంలో రెండు కుటుంబాల్లో చోరీ జరిగినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బోయ శేఖర్ తెలిపారు.

# విద్యతోనే ఉన్నత భవిష్యత్తు



విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

నేటి సామాజిక పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి ఉన్నత విద్యావంతులై తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాల ని మండల పరిషత్ అధికారి ప్రభాకర్ ఉద్బోదించారు. మండలంలోని ఇసురాళ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే వార్షిక పరీక్షలలో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు తగు రీతిలో విద్యా బోధన చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారద, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ హెల్ప్ డెస్క్ సద్వినియోగం చేసుకోండి

**గుమ్మఘట్ట డిసెంబర్ 19 ప్రభాతవార్త**



తహాశీల్దార్ రజాక్ వలి

ప్రజా సమస్యల పరిష్కారం వేదికను ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం లో ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి ప్రభుత్వం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసిందని ప్రజలుకు భూ సమస్య ఇతర శాఖల సమస్యలు పరిష్కారం కొరకు ప్రతి సోమవారం ప్రజా సమస్యలు పరిష్కారం వేదికలో మండల అధికారులు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు డివిజనల్ స్థాయి లో ప్రతి సోమవారం పి జి ఆర్ ఎస్ అనగా ప్రజా సమస్యలు పరిష్కారం వేదిక ఉంటుంది డివిజనల్ స్థాయి లో కూడా పరిష్కారం కానిచో జిల్లా స్థాయి కలెక్టర్ దృష్టికి వెళ్ళాలని సూచించారు కాబట్టి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ రజాక్ వలి పత్రిక ప్రకటన విడుదల చేశారు.

# కేంద్ర ప్రభుత్వ సూచనలను పటిష్టంగా అమలు పరచండి

**జాయింట్ కలెక్టర్ ఎం.మోర్య భరద్వాజ్**

**పుట్టపర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

ప్రశాసన్ గావ్ కి ఓర్తే క్యాంపెయిన్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం సూచించిన అంశాలన్నింటినీ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి గుడ్ గవర్నెన్స్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి భారత ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డి ఎ ఆర్ పి జి) కార్యదర్శి రచన షాహ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గుడ్ గవర్నెన్స్ వీక్ అమలుపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు పుట్టపర్తి కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎం.మోర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు.వీసీ అనంతరం జేసి మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 25 వరకు జిల్లావ్యాప్తంగా గుడ్ గవర్నెన్స్ వీక్ 2025 కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారం ద్వారా సేవల మెరుగుదల, రాష్ట్ర ప్రజా ఫిర్యాదుల పోర్టల్లో ఫిర్యాదుల సత్వర పరిష్కారం, సిటిజన్ చార్టర్ను నవీకరణ, ప్రతి జిల్లా నుంచి ఒక విజయగాథను పీజీ పోర్టల్లో షేర్ చేయడం, ఉత్తమ పరిపాలనా పద్ధతులను అమలు చేసి పోర్టల్లో పొందుపరచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అలాగే ఈనెల 23న జిల్లాస్థాయిలో గుడ్ గవర్నెన్స్ పై వర్క్ షాప్ నిర్వహించి విజయవంతం చేయాలని కూడా జేసీ పేర్కొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్త , ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కే.ప్రమీలారాణి**

**పుట్టపర్తి(కలెక్టరేట్), డిసెంబరు 19, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లాలో 12 ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న 11 అంగన్వాడీ కార్యకర్త, 58 ఆయా పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కే.ప్రమీలారాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఖాళీలు పుట్టపర్తి, సి.కె.పల్లి, బత్తలపల్లి, ధర్మవరం, గుడిబండ, హిందూపురం, కదిరి, మడకశిర, నల్లచెరువు, ఓడీ చెరువు, పెనుకొండ, సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్నాయన్నారు. అంగన్వాడి నియామకం కొరకు దరఖాస్తులను ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పొందవచ్చునన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి ఈనెల 30 చివరి తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు దరఖాస్తులను సమర్పించి రసీదు పొందాలన్నారు. నిర్ణీత గడువు దాటిన తర్వాత ఎటువంటి పరిస్థితులలోనూ దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. ఖాళీల భర్తీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా చేపడుతున్నామని, మార్గదర్శకాలలో పేర్కొన్న అర్హతలు, నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఖాళీలకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు సంబంధిత సిడిపిఓ కార్యాలయాలను సంప్రదించవలసినదిగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దివ్యాంగుల కమ్యూనిటీ భవనం నిర్మాణంకు వినతి

**డి.హిరెహాళ్ డిసెంబరు 19 ప్రభాతవార్త**



ఎంపీ కి వినతి పత్రం అందజేస్తున్న విభిన్న ప్రతిభావంతులు

గవినిద్దేశ్వర విభిన్న ప్రతిభావంతుల మండల సమైక్య సమావేశాల నిర్వహణ కోసం కమ్యూనిటీ భవన నిర్మాణం కు సహకరించాలని ఆ సమైక్య సభ్యులు శివయ్య ఆధ్వర్యంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం దివ్యాంగులు అనంతపురం పట్టణంలోని ఎంపీ కార్యాలయముకు వెళ్లి వినతి పత్రం అందజేసి డి.హిరెహాళ్ మండల కేంద్రంలో మండల సమైక్య పేరున ప్రభుత్వం స్థలం చూపి పట్టా ఇచ్చిందని, భవన నిర్మాణం కు తమ వంతు సహాయ సహకారాలు అందించి విభిన్న ప్రతిభావంతులకు తోడుగా నిలవాలని కోరినట్లు వారు తెలిపారు. మండల పరిధిలో 22 దివ్యాంగుల సంఘాలు ఉన్నాయని 300 ల పంది సభ్యులు ఉన్నారని దివ్యాంగులు ప్రతి ఆరు నెలలకోసారి జనరల్ బాడీ సమావేశం, ప్రతి నెల సమైక్య సభ్యుల సమావేశం నిర్వహించేందుకు సొంత భవనం అవసరముందని వినతి పత్రంలో పేర్కొన్నట్టు చెప్పారు. గత 18 సంవత్సరాలుగా వికలాంగుల సమస్యలు ముగించి అధికారుల సహాయంతో పరిష్కరిస్తూ దివ్యాంగులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పిస్తూ సమైక్య పనిచేస్తుందని సమావేశం నిర్వహణకు భవన నిర్మాణం కోసం సహకరించాలని ఎంపీకి విన్నవించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నూరుస్వామి, రాజు, యల్లప్ప, నరసింహులు, నాగరాజు పాల్గొన్నారు.

# కాఫీ కబుర్లలో వర్ల రామయ్యతో... గోరంట్ల కన్వీనర్ బాలకృష్ణచౌదరి

**- రెండు రోజుల మండల అధ్యక్ష శిక్షణ కార్యక్రమంలో బాలకృష్ణచౌదరి, కృష్ణమూర్తి**



వర్ల రామయ్యతో టిడిపి మండల కన్వీనర్

**గోరంట్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులతో రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించిన నేపథ్యంలో గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి. కార్యదర్శి కృష్ణమూర్తిలు ఆ శిక్షణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వర్ల రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కాఫీ కబుర్లు కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొని మాటా మంతి చర్చలో పాల్గొన్నారు.

# 24న గోదాకళ్యాణంన

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్నగర్లో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 24వతేదీ బుధవారం ఉదయం 11 గంటలకు గోదాకళ్యాణం నిర్వహించనున్నట్లు 15వవార్డు కౌన్సిలర్ బోసి రామచంద్ర, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్లు తెలిపారు. జై శ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే తిరుప్పావై గురించి శ్రీచింతలరాయుని ఆలయ అర్చకులు చింతలరాయన్ వివరించనున్నారు. అలాగే హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు తరలిరావాలని వారు తెలిపారు.

# నిజాయితీతో పని చేయండి.. లక్ష్యాలను సాధించండి..

**గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా**

**గుంతకల్ రైల్వే, డిసెంబర్ 19 ప్రభాత వార్త**



టికెట్ చెకింగ్ అధికారులతో మాట్లాడుతున్న డిఆర్ఎం గుప్తా

గుంతకల్ రైల్వే డివిజన్ మీటింగ్ హాలో నిర్వహించిన టికెట్ చెకింగ్ సమీక్షా సమావేశానికి గుంతకల్ డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా హాజరయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ డిపార్ట్మెంట్లో సాధించిన విజయాలు మరియు టికెట్ లేని ప్రయాణికులు మరియు ప్రయాణికులపై చేపట్టనున్న ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళికను విశదంగా వివరించే ప్రెజెంటేషన్ను అందించారు.సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన డివిజనల్ రైల్వే మేనేజర్ గుప్తా సిబ్బంది అత్యంత అంకితభావం మరియు నిజాయితీతో పనిచేసి, రాబోయే నెలల్లో కేటాయించిన లక్ష్యాలను మించి సాధించేలా సమిష్టి ప్రయత్నాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిసిఎం మనోజ్ మరియు ఏసియం సింగ్, టికెట్ చెకింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

# అంబికాకు ఆత్మీయుల ఆశీస్సులు

**-అంబికాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన...సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు ఉమాశంకర్**

**గోరంట్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



గజమాలతో సన్మానిస్తున్న నేతలు

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ 61వ జన్మదినాన్ని పురస్కరించుకుని అనంతపురం పార్లమెంట్ పరిధిలోని అంబికా లక్ష్మినారాయణ అభిమానులు, బంధుమిత్రులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి భారీ గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలు, పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నోజరుపుకోవాలని వారుఆకాంక్షించారు ఈకార్యక్రమంలో పాలసముద్రం సింగల్ విండో చైర్మన్ బెల్లాలచెరువు చంద్ర, ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, పాల్గొన్నారు.

# రవీంద్ర విద్యా నికేతన్ పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**గుడిబండ డిసెంబర్ 19 ప్రభాతవార్త**



వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని రవీంద్ర విద్యా నికేతన్ పాఠశాలలో మండల విద్యాధికారి ప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందప్ప ఆధ్వర్యంలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు ప్రధానోపాధ్యాయులు సుజాత, మల్లికార్జున, రమణారెడ్డి,నరసింహామూర్తిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి మండల స్థాయి విజేతలను ఎంపిక చేశారు.మందలపల్లి,గుడిబండ,పిసిగిరి, రాళ్ళపల్లి, మద్దనకుంట ,రాయాపురం గ్రామాల పాఠశాలల నుండి 14 మంది విద్యార్థులు విజేతలుగా ఎంపికయ్యారు.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు నేడు 20 తేదీన బుక్కపట్నం డైట్ కళాశాలలో జరిగే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో పాల్గొననున్నారు.

# వానవోలు, కస్తూరిబా పాఠశాలల్లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి పంపిణీ.**

**గోరంట్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త**



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల మండలంలోని వానవోలు ఉన్నత పాఠశాల, ఖాజాపురం కేజీబీవీ స్కూల్ మరియు గోరంట్ల ఉర్దూ ఉన్నత పాఠశాల ల ప్రధాన ఉపాధ్యాయుల అధ్యక్షతన యుటి ఎఫ్ నాయకుల సమక్షంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గోరంట్ల మండలం మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి చదువు యొక్క ఔన్నత్యాన్ని, నైతిక విలువలను, చదువుకుంటే జీవితంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎలా ఉంటాయో తెలియజేసి పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. మండలవ్యాప్తంగా అన్నిహైస్కూల్స్ లో స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న విద్యాధరణి ని యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ ఆంజనేయులు జిలాన్ భాష కేశవరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఈశ్వరయ్య రాఘవ నాయుడు సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ మెడికల్ స్టోర్ శ్రీనివాసులు వృషభ దేవుడు నాగమణి దేవాంగం నరేష్ మైనార్టీ నాయకులు ఆసియా భాను షామీర్ భాష, అమానుల్లా చాంద్ భాషా సల్మాన్ పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తిరుప్పావై కార్యక్రమం

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



తిరుప్పావై నిర్వహిస్తున్న దృశ్యం

ధనుర్మాసం సందర్భంగా ఇంటింటికీ తిరుప్పావై కార్యక్రమాన్ని 4వ రోజు శుక్రవారం గన్నెవారిపల్లికాలనీలో లింగంకృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. శ్రీఆండాళ్ అనుసరించిన తిరుప్పావై సేవా గోష్టి అత్యంత భక్తిశ్రద్ధల నడుమ అర్చకులు చింతలరాయన్, శ్రీనివాస్దేశికన్లు శ్రీరంగనాథస్వామి, శ్రీగోదాదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా వివిధ పూలమాలలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. తిరుప్పావై విశిష్టతను భక్తులకు వివరించారు.

# కర్ణాటక మద్యం తరలించినందుకు... ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

**-గోరంట్ల వాసులకు శిక్షతోపాటు...ఒక్కొక్కరికి రూ.2 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు**

**-అప్పటి సిఐ జయనాయక్ విధుల్లో కేసు నమోదు...ఇప్పటి సిఐ బోయ శేఖర్ విధుల్లో శిక్ష ఖరారు**



ఇప్పటి, అప్పటి సిఐలు (ఫైల్‌ఫోటోలు)

**గోరంట్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణానికి చెందిన చాకలి మురళి, వడ్డే నరేష్లు కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమంగా అనుమతులు లేని కర్ణాటక మద్యాహ్నం తరలిస్తూ పట్టుబడిన కేసులో పెనుకొండ కోర్టు వారిని దోషులుగా నిర్ధారిస్తూ ఒక ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 2 లక్షల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు స్థానిక సిఐ బోయ శేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2020 ఆగస్టు 13న నిందితులు చాకలి మురళి, వడ్డే నరేష్లు కర్ణాటక ప్రాంతం నుంచి ఆంధ్రలోకి ద్విచక్ర వాహనంలో 192 హైవార్డ్స్ విస్కీ బాటిళ్లు తరలిస్తుండగా అప్పటి సిఐ జయనాయక్ వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ముద్దాయిలను రిమాండ్కు పంపి కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో భాగంగా గోరంట్ల సిఐ శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక కానిస్టేబుళ్లు భాస్కర్, నారాయణస్వామిలు సాక్షులను కోర్టుకు ప్రవేశపెట్టగా పెనుకొండ ఏపిపి శ్యామల వాదనలు వినిపించారని అయితే నేరం రుజువు కావడంతో శుక్రవారం పెనుకొండ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బొజ్జప్ప ముద్దాయిలకు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు.

# ఉత్తమ విద్యాశాఖ అధికారి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



అవార్డు గ్రహీత ఖాదర్ వలీని సన్మానిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 19, ప్రభాతవార్త**

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉత్తమ విద్యాశాఖ అధికారిగా అవార్డు పొందిన ఖాదర్ వలీనీ మండల ఉపాధ్యాయ బృందం, మండల విద్యాశాఖ ఘనంగా సత్కారం చేసింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ అధ్యక్షత వహించి ఖాదర్ వలీ సేవలను కొనియాడారు. ఎవరిని నొప్పించకుండా మండల విద్యాశాఖ ను ప్రథమ వరుసలో నిలుపుతున్నారన్నారు. ఉపాధ్యాయులతో బాగా పనిచేస్తూ అందరికి ఆమోదయోగ్యంగా ఉంటూ అందరిచేత బాగా పనిచేస్తూ మండల విద్యాశాఖకు వన్నె తెచ్చారని ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వి రమణారెడ్డి, రజనీకాంత్ రెడ్డి,సుధాకర్ ,సునీత, బశోబి,సుజాత, అనిత, కళ్యాణి, సుబ్బారెడ్డి, రాజశేఖర్, సంపత్, వెంకటనాయుడు, ఎర్రిస్వామి, రామాంజనేయులు, ప్రకాష్రెడ్డి, రామమోహన్రెడ్డి, రాజగోపాల్, శకుంతల మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పాడి పశువులకు ఉచిత గర్భకోశ శిబిరం

**కనగానపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త**




పాడి ఆవులకు చికిత్సలు చేస్తున్న పశు వైద్యులు.

మండల పరిధిలోని తల్లి మడుగుల గ్రామంలో శుక్రవారం పాడి పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని మండల పశు వైద్య అధికారి డా" సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భకోశ చికిత్సా శిబిరం గురించి రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు.రాష్ట్రీయ గోకుల్ మిషన్ పశుసంవర్ధన రంగాభివృద్ధికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందనీ పశువుల ఆరోగ్య తనిఖీలు, ఆధునిక శాస్త్రీయ పద్ధతుల అవగాహన, అలాగే వినియోగంపై రైతులకు సుస్పష్టమైన మార్గదర్శకం ఇవ్వడం ఈ శిబిరం ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన ఏడాదికో పెయ్య దూడ అలాగే ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా పశుగ్రాసం పెంపకం లాంటి విషయాలను పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవో, డి ఎల్ డి ఏ డా. జి. వెంకటేష్, డా" చైతన్య, డా" శ్రీకాంత్, ఏ హెచ్ ఏ లు, గోపాల్ మిత్రాలు, పాడి రైతులు పాల్గొన్నారు.

# దాతృత్వంతో పాఠశాలలో రూ. 40 వేలతో రేకుల షెడ్డు నిర్మాణం

**దాత లోకేష్ కు కృతజ్ఞతలు**

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 19 ప్రభాతవార్త**



రేకుల షెడ్డు నిర్మాణ దాతను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామంలో తరగతి గదుల కొరత వల్ల విద్యార్థులు ఆరుబయట చెట్లు కింద తరగతులు నిర్వహించే పరిస్థితి. విద్యార్థులకు ఎండకు మరియు వర్షం వచ్చిన చాలా ఇబ్బంది పడే దుస్థితి. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేగావత్ రవీంద్రనాథ్ తన మిత్రులైన బ్యాంకు ఉద్యోగి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి విద్యార్థుల కోసం 40వేల రూపాయలుతో రేకుల షెడ్డును లోకేష్ తన మిత్రులైన సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఒంటిమిద్ది నాగరాజు, గరుడాపురం విజయ్ సహకారంతో నిర్మిహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేగావత్ రవీంద్రనాథ్, ఛైర్మన్ గోవిందప్ప ఉపాధ్యాయులు అలివేలుమంగ, మల్లారెడ్డి, రామాంజనేయులు, కృష్ణ ,శివాసినీ బాయ్, దాతలు లోకేష్ ఒంటిమిద్దె నాగరాజ్, గరుడాపురం విజయ్, టీచర్ మంజునాథ్ యాదవ్, చైతన్య, శ్రీనాథ్ చౌదరి, ఉమారెడ్డి పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 19-12-2025 PM 10:44 Page 1



## పల్స్ పోలియోపై ర్యాలీ

రామగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



పల్స్ పోలియోపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది

మండలంలోని రామగిరి, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి రామగిరి, పేరూరు గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు, పల్స్ పోలియోను విజయవంతం చేద్దామని, పల్స్ పోలియో చుక్కలు తప్పక వేయించాలని ర్యాలీలో నినదించారు. ఇప్పటికే గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. 0-5 వయస్సు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

అమరాపురం డిసెంబర్19 ప్రభాతవార్త



పాల్గొన్న విద్యార్థులు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి మరియు వెంకటరమణ నాయకుల ఆధ్వర్యంలోనిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కెప్రియాంక, వైస్ప్రిన్సిపాల్ హనుమన్న, అమరాపురం కాంప్లెక్స్ చైర్మన్ రవీంద్ర, ఉపాధ్యాయులు నరసింహమూర్తి, ఈశ్వరప్ప తదితరులు రిబ్బన్ కట్చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్నిప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మరియు ప్రైవేట్ పాఠశాలల్లో అమరాపురం సాయి విద్యానికేతన్ పాఠశాల, జెకె పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్నారు. విద్యార్థులు సైన్స్ యొక్క ప్రాధాన్యత గురించి మరియు తమ తమ మేధాశక్తితో తయారుచేసి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె ప్రియాంక, వైస్ ప్రిన్సిపాల్ హనుమన్నలు మాట్లాడుతూ మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారని, భవిష్యత్తులో విద్యార్థులు తమమేధాశక్తిని మరింత మెరుగుపరచుకొని అత్యున్నతస్థాయికి ఎదగాలనిపిలుపునిచ్చారు. విచ్చేసినఉపాధ్యాయ బృందం విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎక్స్పరిమెంట్స్ లను తిలకించారు.

## ఘనంగా వినియోగ దారుల వారోత్సవ వేడుకలు

పరిగి డిసెంబర్ 19 (ప్రభాత వార్త )



మాట్లాడుతున్న అధ్యక్షులు వెంకట రమణప్ప

పరిగి ఉన్నత పాఠశాల యందు, వినియోగ దారుల వారోత్సవ వేడుకల సందర్భంగా, సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఇందు మండల విద్యాధికారి లక్ష్మీ దేవమ్మ , పరిగి మండల వినియోగదారుల సంఘం అధ్యక్షులు శ్రీ వెంకట రమణప్ప, ప్రధానోపాధ్యాయులు శ్రీ కృపా సత్య రాజు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ,వ్యాసరచనపోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం వెంకట రమణప్ప మరియు లక్ష్మీదేవమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలన చేసి, రుచి చూచి, తగు సలహాలు ఏజెన్సీ వారికి ఇచ్చారు.

## ఆలోచనలతో ఆవిష్కరణలు సాధ్యం

వజ్రకరూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త



ప్రదర్శన నమూనాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో శివాజీ రెడ్డి ఎంఈఓ 2 తిమ్మప్ప

ఆలోచనలతోనే ఆవిష్కరణలు సాధ్యమని ఎంపీడీవో శివాజీ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులు వారి రూపొందించినటువంటి నమూనాలను ప్రదర్శించి వివరించారు. ఈ ప్రదర్శనలో ఆదర్శ పాఠశాలకు చెందిన ఇస్మాయిల్ ప్రథమ స్థానంలోనూ, పి సి పి కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మైథిలి రెండవ స్థానంలోనూ, వజ్రకరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్వేతా భాయ్ మూడోవ స్థానంలోనూ నిలిచారు. వ్యక్తిగత పోటీలలో వజ్రకరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కు చెందిన సందీప్, టీచర్ ప్రాజెక్టులో భాగంగా రాగులపాడుకు చెందిన కృష్ణ పోటీలలో ప్రతిభను చాటారు. వీరిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈఓ 2 తిమ్మప్ప తెలిపారు.

## మెడికల్ కళాశాలల విషయంలో వైసీపీ దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

- అంతచిత్తశుద్ధి ఉంటే అప్పుడే మెడికల్ కళాశాలలను ఎందుకు పూర్తిచేయలేదు
- సీఎంఆర్ఎఫ్ పంపిణీలో పరిటాలశ్రీరామ్



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న పరిటాలశ్రీరామ్

ధర్మవరంటౌన్, డిసెంబరు 19 ప్రభాతవార్త

మెడికల్ కళాశాలల విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు.స్థానిక టీడీపీకార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గం లోని పలుప్రాంతాలకు చెందిన 7 మందికి రూ.4.79 లక్షలు విలువ చేసే సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పరిటాల శ్రీరామ్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సీఎం చంద్రబాబు, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం కోసం భారీగా ఖర్చులు పెట్టుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య విషయంలో ఎవరూ ఇబ్బంది పడకూడదన్నదే సీఎం చంద్రబాబు ఉద్దేశ్యమన్నారు. ఇందుకోసం ఎన్టీఆర్ వైద్య సేవలను విస్తృతం చేయడంతో పాటు మెడికల్ కళాశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అయితే పీపీపీ మోడల్ అంటే ప్రైవేటుపరం అన్నట్టుగా వైసీపీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీకి అంతచిత్తశుద్ధి ఉంటే వారి ప్రభుత్వ హయాంలో ఎందుకు వాటిని చేయలేదని నిలదీశారు. వైద్యం, విద్య, వైద్య అందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, వైసీపీ అసత్యప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మరని పరిటాలశ్రీరామ్ స్పష్టం చేశారు.

## మున్సిపల్ కార్మికులపై లాఠీచార్జ్ అమానుషం

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న కార్మికులు

నెల్లూరులో మున్సిపల్ కార్మికుల పై పోలీసులు జరిపిన లాఠీచార్జ్ అమానుషమని, పుట్టపర్తి మున్సిపల్ ఉద్యోగుల కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు మండల కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం పుట్టపర్తి మున్సిపల్ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో మున్సిపల్ కార్మి కులు గత జులైలో జరిగిన సమ్మె సందర్భంగా మునిసిపల్ అధికారులు, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ శాంతియుతంగా పోరాటం చేస్తున్న పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడమే గాక మున్సిపల్ కార్మికులపై పోలీసులు లాఠీచార్జి చేయడం దుర్మార్గపూరితమైన చర్య, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నమనీ పోలీస్ లాఠీచర్జిలో ప్రతిమ, నాగేశ్వరరావులు తీవ్రంగా గాయపడగా మరో పదిమందికి గాయలయ అన్నారు. నెల్లూరులో అరెస్ట్ చేసిన మున్సిపల్ కార్మికులను బస్సుల్లో కుక్కి నగరానికి దూరంగా 25 కిలోమీటర్ల లో ఉన్న ముత్తుకూరు తీసుకు వెళ్తూ మగ పోలీసులు మహిళా కార్మికులపై దాడి చేసి కొట్టడం అనాగరిక చర్యగ అభివర్ణిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు, గ్రాట్యుటీ చెల్లింపు, బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని గత 16 నెలలుగా ప్రభుత్వాన్ని కోరుతున్న ఫలితం లేదన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, సాయి,రామయ్య, నరసింహులు, రామాంజినేయుల,రాందాసు,వెంకటేష్ బాబయ్య, రమణ, రమేష్,గణేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను దుర్భాషలాడి అంతుచూస్తామని బెదిరించిన నలుగురిపై కేసు నమోదు

-సెంట్రీ కానిస్టేబుల్ పిర్యాదుతో కేసు నమోదు చేశామన్న సీఐ బి.మహానంది

ఉరవకొండ, డిసెంబరు 19 ప్రభాతవార్త



ఉరవకొండ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్

ఉరవకొండ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో పోలీసులను దుర్భాషలాడి మీ అంతుచూస్తామని బెదిరించి విధులకు ఆటంకం కలిగించిన ఘటనపై స్టేషన్ సెంట్రీ కానిస్టేబుల్ బి.రాజగోపాల్ పిర్యాదు మేరకు విడపనకల్లు మండలం డోనేకల్లుకు చెందిన సందిరెడ్డి నారాయణస్వామి, అతని కొడుకు సందిరెడ్డి వెంకటరమణ, ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామానికి చెందిన జెట్టి గోపాల్, ఉరవకొండకు చెందిన దగ్గుబాటి శ్రీరాములుపై కేసు నమోదు చేసినట్లు సీఐ బి.మహానంది శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...బొమ్మనహాల్ మండలం కలవల్లితిప్ప గ్రామానికి చెందిన భూమి సమస్య గురించి మాట్లాడటానికి గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్కు వచ్చిన వారు తమ సిబ్బందిని తోసుకొంటూ తన ఛాంబర్లోకి ప్రవేశించి విడపనకల్లు స్టేషన్లో నమోదైన కేసు గూర్చి గట్టిగా మాట్లాడటంతో సదరు విషయంలో ఏదైనా సమస్య ఉంటే కోర్టులో చూసుకోవాలని తాను చెప్పి బయటకు పంపి వేయడం జరిగిందన్నారు. దీంతో వారు స్టేషన్లో గట్టిగా అరుస్తూ స్టేషన్లోకి వచ్చిపోయే పిర్యాదుదారులకు అడ్డుగా ఉండి ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఈ క్రమంలోనే తమ సిబ్బంది ఎందుకు స్టేషన్లో ఇలా అరుస్తున్నారని అడగ్గా వారిని నానా దుర్భాషలాడి రికార్డులు అన్నీ వాళ్లకే ఉన్నాయని మీరెలా చెబుతారంటూ మా మీదనే కేసు పెడతారా మీ అంతు చూస్తాము అంటూ బెదిరించారన్నారు. ఎంత చెప్పినా వినకుండా ఎవరికీ భయపడేదిలేదు మా ఇష్టమొచ్చినట్లు చేస్తాం..మీరు పోలీసులైతే మాకేమి అంటూ సిబ్బంది తోపాటు తమను అసభ్య పదాజాలంతో దూషించి విధులకు ఆటంకం కలిగిస్తూ దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. దీంతో సెంట్రీ కానిస్టేబుల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ బి.మహానంది వివరించారు. ఇదిలా ఉండగా పోలీసులు కేసు నమోదు చేసిన నలుగురు బీజేపీ నాయకులు కావడం విశేషం.

## ప్రజల గుండెల్లో మాజీ సీఎం జగన్

సోమందేపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు ,కేక్ కట్ చేస్తున్న వైసీపీ శ్రేణులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ పథకాలను అందజేసి ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి అనే వైయస్సార్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు 21న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం ముందస్తుగా పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని వైసీపీ శ్రేణులు,మాజీ మంత్రి సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆదేశాలతో స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, మాజీ సీఎం వైసీపీ పార్టీ అధినేత జన్మదినం ను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నార, శ్రీ జగన్ కుటుంబం నిండు నూరేళ్లు బాగుండాలని భగవంతుడిని కోరుకున్నామన్నారు ఇందులో భాగంగానే బైక్ ర్యాలీ చేపట్టారు, ఈ కార్యక్రమంలో కన్వీనర్ గజేంద్ర, జడ్పీటీసీ డీసీ అశోక్, వైస్ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గోవిందమ్మగారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు గట్ట మంజు, ఇమామ్ వలీ, గూడురు రమేష్, ఆదినారాయణరెడ్డి,ట్రాక్టర్ శ్రీరాములు,డాక్టర్ బాబు,గోవిందరెడ్డి, సూర్యప్రతారెడ్డి, కొత్తపల్లి కుమార్,లాలేపల్లి రవీంద్ర,చంద్రా నాయక్, ఎంపీటీసీ సాయిరాం,నరసింహామూర్తి,నాగరాజు, చిన్నకేశవులు,నాగమణి, బాలాజీ,మురళి, నారాయణ, రవీంద్ర రెడ్డి, ఈడిగ శివ, కొట్టాలు రాజు, బాబు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ర్యాలీ, స్వమిత్వ సర్వేపై గ్రామసభ

-మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ



ఉరవకొండ, డిసెంబరు 19 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో శనివారం ఉదయం 10 గంటలకు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాన్నం 2 గంటలకు సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామసభ జరుగుతుంద న్నారు. ఈ గ్రామసభలో స్వమిత్వ ఇంటింటి సర్వేపై చర్చించడం జరుగుతుందని ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరు కావాలని కార్యదర్శి కోరారు.

## ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ ముగింపు కార్యక్రమం..

రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా.

గుంతకల్ రైల్వే, డిసెంబర్ 19 ప్రభాత వార్త





నేషనల్ ఎలక్ట్రికల్ కన్విన్స్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు..

గుంతకల్ రైల్వే డివిజన్లో ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ ముగింపు కార్యక్రమం రైల్వే క్లబ్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర ఎస్. గుప్తా , మరియు ఏడి ఆర్ఎం యు.సుధాకర్ హాజరయ్యారు. గుంతకల్ డివిజన్కు భారత రాష్ట్రపతి గారి చేతుల మీదుగా ప్రథమ బహుమతి, అలాగే విద్యుత్ శాఖ మంత్రి చేతుల మీదుగా వినిదితి( నేషనల్ ఎలక్ట్రికల్ కన్విన్స్ అవార్డు) కార్యక్రమంలో ద్వితీయ బహుమతి లభించడంతో ఈ వేడుక మరింత ఆనందదాయకంగా ఉందన్నారు. ఇది మొత్తం డివిజన్కు గర్వకారణంగా మరపురాని క్షణంగా నిలిచింది చంద్రశేఖర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎలక్ట్రికల్ మైంటెన్స్ శ్రీనిబాస్, గతిశక్తి సిపిఎం రామకృష్ణ, సీనియర్ డి.ఇ ట్రాషన్ సుదర్శన్ రెడ్డి, సీనియర్ డి ఎఫ్ ఎఫ్ యం సందీప్ మరియు సీనియర్ డిఎస్టి చంద్రశేఖర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు సేవలందించిన ఉద్యోగస్తులకు బహుమతులు అందజేశారు.

## స్వామిత్వ సర్వేని పరిశీలించిన ధర్మవరం ఆర్డీఓ

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



సర్వే చేస్తున్న ధర్మవరం ఆర్డిఓ

మండల పరిధి లోని, నాగసముద్రం గ్రామంలో అమలవుతున్న స్వామిత్వ (ఎస్ విఎఎంఐటిఎ) కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్వామిత్వ బృందం పనితీరును సమీక్షించి, గ్రామస్థులతో స్వామిత్వ పథకం లక్ష్యాలు అలాగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ పరస్పర చర్చలు జరిపారు. అలాగే వెక్టర్జేషన్ డేటాతో భౌతిక విస్తీర్ణాన్ని క్రాస్ వెరిఫికేషన్ చేసి ఖచ్చితత్వం, పారదర్శకతను నిర్ధారించారు. ఏవైనా వ్యత్యాసాలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు, ఆర్డిఓ ఆదేశించారు.అనంతరం నాగసముద్రం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, హెల్త్, సబ్ సెంటర్ను కూడా పరిశీలించారు., ఈ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, సేవల అందజేత అలాగే నిర్వహణను సమీక్షించారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు,అందుతున్న సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలకు మెరుగైన సేవల అందజేతకు కృషి చేస్తామని ఆర్డీఓ,ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఓ, చెన్నేకొత్తపల్లి తహసిల్దార్, ఎంపీడీవో, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగ సర్టిఫికెట్ పెట్టి ఫీల్డ్ అసిస్టెంట్గా..

- డ్వామా పిడికి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు
- విచారించిన ఏపిడి - ఫేక్ సర్టిఫికెట్ నిజమే అని తేల్చిన వైన్ణం

అగళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఏపిడి

అగళి పంచాయితీలో ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్గా 10వ తరగతి దొంగ సర్టిఫికెట్ను కార్యాలయంలో సమర్పించి గత నెలలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఫేక్ సర్టిఫికెట్ విషయమై గ్రామస్తులు, కూలీలు డ్వామా పిడికి ఫిర్యాదు చేయడంతో పిడి విజయేంద్ర ప్రసాద్ ఈ విచారణకై ఏపిడి విజయేంద్ర ప్రసాద్ను ప్రత్యేకంగా నియమించారు. శుక్రవారంరోజు ఈఫేక్ సర్టిఫికెట్ నిజమాకాదా అని తెలుసుకోవడానికి అగళి ఉన్నత పాఠశాలకు వెళ్లి అడ్మిషన్ రికార్డును పరిశీలించారు. పేరు సన్ఆఫ్ తప్పుగా, డేటాఫ్ బర్త్ తప్పుగా ఉండటం నిర్ధారించుకున్నారు. ఈ ఫీల్డ్ అసిస్టెంట్ ఎ ంపిడిఓ కార్యాలయానికి సమర్పించినది ఫేక్ అని తేలింది. ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్గా పని చేయడానికి 10వ తరగతి పాస్/ఫెయిల్ సర్టిఫికెట్ ఉంటే అర్హులు. కాని ఇతని 8వ తరగతి మాత్రమే చదువుకున్నాడని, ఫేక్ 10వ తరగతి సర్టిఫికెట్ను ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం కార్యాలయంలో సమర్పించారని అధికారులు నిగ్గు తేల్చారు. ఈ విషయాన్ని ఎంపిడిఓ గంగాధర్ విలేకర్లకు వివరించారు. ఏపిడి శివానంద నాయక్ విచారించిన అనంతరం విచారణలో తేలిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు.

## భారీ బందోబస్తు మధ్య గొల్లపల్లికి తరలివెళ్లిన సంగాలప్పస్వామి

- ధర్మవరం డీఎస్పీ ఆధ్వర్యంలో వంద మంది పోలీసులు - ఉత్సాహంతో స్వామి వెంట తరలివెళ్లిన గ్రామస్తులు -40 ఏళ్ల తరువాత గొల్లపల్లికి వెళ్లిన సంగాలప్పస్వామి







గొల్లపల్లికి వెలుతున్న య ర్రాయపల్లి సంగాలప స్వామి , సంగాలప్పస్వామి ముందు భారీ సంఖ్యలో పోలీసు బందోబస్త్ ,భారీ బందోబస్తుతో గొల్లపల్లికి వాహనాల్లో తరలివెలుతున్న స్వామి కాపులు

బత్తలపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని యర్రాయపల్లి గ్రామం నుంచి శుక్రవారం భారీ పోలీసు బందోబస్తు మధ్య రాప్తాడు మండలం గొల్లపల్లి గ్రామానికి సంగాలప్పస్వామి తరలివెళ్లింది. దేవుని విగ్రహం అప్పగింతకు సంబంధించి ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన కురుబ సామాజికవర్గంలో రెండు వర్గాల మధ్య నెలకొన్న వందేళ్ల నాటి వివాదానికి సుప్రీంకోర్టు గత నెల 11వ తేదీన తెరదించిన విషయం తెలిసింది సంగాలప్పస్వామి విగ్రహం అప్పగింత, పూజలకు సంబంధించిన రాజి డిగ్రీని బత్తలపల్లి మండలం యర్రాయపల్లి గ్రామానికి చెందిన కమతం వంశీకులు ఉల్లంఘించినందున వారి నుంచి విగ్రహాలను ఇప్పించాలని రాప్తాడు మండలం గంగులకుంట గ్రామానికి చెందిన కపాడం వంశీకులు దాఖలు చేసిన అప్పీలును గత నెల 11వ తేదీన సుప్రీం కోర్టు కొట్టివేసింది. దీంతో యర్రాయపల్లిలోని కమతం వంశీకులు స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడు మండలం గొల్లపల్లికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీంతో గంగులకుంట గ్రామస్తులు తాము తీర్పుపైన ఫిటీషన్ వేశామని, ఉత్సవ విగ్రహాలను ఊరేగింపును అడ్డుకుంటామని ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు రంగంలోకి దిగారు. ఇరువర్గాలకు చెందిన వారితో సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా ఉన్నతాధికారులు పీస్ సమావేశం ఏర్పాటు చేశారు. ఇదువర్గాల వారిని పోలీసులు బైండోవర్ చేసి ఊరేగింపు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బత్తలపల్లి మండలం యర్రాయపల్లి గ్రామంలో వంద మంది పోలీసులతో దర్మవరం డీఎస్పీ హేమంతుమార్ ఆధ్వర్యంలో నలుగురు సీఐలు, అరుగురు ఎస్ఐలు, 20 మంది ఏఎస్ఐలు, 30 మంది స్పెషల్ పార్టీ పోలీసులు, 60 మంది పోలీసులు, మహిళా పోలీసులతో బందో బస్తు ఏర్పాటు చేశారు. బత్తలపల్లి తహసీల్దార్ స్వర్ణలతతో పాటు మండలంలోని రెవెన్యూ సిబ్బంది అందరూ గ్రామంలోనే ఉండిపోయారు. సాయంత్రం యర్రాయపల్లి గ్రామంలో ఊరేగింపుగా స్వామి వారిని సాగనంపారు. గ్రామం చివర వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి ఆనంతరం ఐచర్ వాహనంలో ఎక్కించి భారీ పోలీసు బందోబస్తు మధ్య గొల్లపల్లికి తరలివెళ్లారు. మండలంలోని ఈదుల ముష్టూరు. ధర్మవరం మండలం చింతలపల్లి, చిగిచెర్ల మీదుగా గొల్లపల్లికి చేరుకుంది. అక్కడ రాత్రి గొల్లపల్లయ్యస్వామితో కలిసి గ్రామోత్సవం నిర్వహించి తిరిగి శనివారం మధ్యాహ్నం యర్రాయపల్లికి చేరుకుంటుందన్నారు గొల్లపల్లిలో కూడా దాదాపు 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఇరువర్గాల మధ్య నెలకొన్న సమస్య కారణంగా 40 ఏళ్లుగా సంగాలప్పస్వామి గొల్లపల్లిలో పర్యటించలేదని స్వామి కాపులు తెలిపారు. ఇన్ని సంవత్సరాలు తరువాత స్వామి గ్రామానికి వెలుతుండడంతో గ్రామంలో ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు స్వామి కాపులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారందరూ స్వామి వెంట వెళ్లారు.

## ఇంటర్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు..

- 2025-26 విద్యా సంవత్సరం నుంచి నూతన సిలబస్, నూతన పరీక్షా విధానం అమలు
- ప్రథమ సంవత్సరం సైన్స్, ఆర్ట్స్ గ్రూపుల్లో సిలబస్ మార్పు - ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక అధికారి వి. రమేష్







ఇంటర్మీడియట్లో సమూల మార్పులపై అవగాహన సదస్సు లో మాట్లాడుతున్న ఓఎస్డి వీ .రమేష్ , కార్యక్రమానికి హాజరైన కళాశాల ప్రిన్సిపాల్స్ అధ్యాపకుల దృశ్యం

కొత్తచెరువు డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, విద్యార్థి కేంద్రితంగా తీర్చిదిద్దేదిశగా ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలి కీలకమైన, విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక అధికారి వి రమేష్ అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి రూరల్ పరిధిలో ఉన్న జగరాజుపల్లి మంగళకర జూనియర్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం డిఐఈఓచెన్నకేశవప్రసాద్ ఆధ్వర్యంలో 2025-2026 విద్యా సంవత్సరం నుంచి సిలబస్తో పాటు పరీక్షా విధానంలోనూ సమూల మార్పులు అమలు పై. కళాశాల యాజమాన్యాల, ప్రిన్సిపాల్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక అధికారి వి రమేష్ , ఆర్జేడిఐ ఈ కడప సీ.సురేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం (వినిశి-2020)కు అనుగుణంగా విద్యార్థుల్లో భావనాత్మక అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రయోగాత్మక నైపుణ్యాలను పెంపొందించేలా రూపొందించబడ్డాయన్నారు. త్వరలో జరగబోయే ।శిని - ఫిబ్రవరి/ మార్చి 2026లో జరిగే పబ్లిక్ పరీక్షల విధానంలో కీలక మార్పులు అమలు కానున్నాయి. IPE-2026 పబ్లిక్ పరీక్షలలో రెండవ సంవత్సరం విద్యార్థులకు పాత విధానంలోనే పరీక్షలు కొనసాగుతాయని, మొదటి సంవత్సరం విద్యార్థులకు మాత్రం పూర్తిగా కొత్త విధానంలో, జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా దితీలిని తరహా పరీక్షా విధానం అమలు చేయబడునుఇంతకు మునుపు గణిత సబ్జెక్టులో 150 మార్కులకు IA, IBగా రెండుపేపర్లు ఉండేవి. అయితే 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఈ విధానాన్ని మార్చి గణితం ఒకే పేపర్గా 100 మార్కులకు పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అలాగే గతంలో బోటనీ, జువాలజీ సబ్జెక్టులను వేర్వేరు పేపర్లుగా, వేర్వేరు రోజుల్లో ఒక్కో సబ్జెక్టుకు 60 మార్కుల చొప్పున నిర్వహించేవారు. కానీ ।శిని-2026 నుంచి ఈ రెండు సబ్జెక్టులను కలిపి బయాలజీగా ఒకే పేపర్గా 100 మార్కులకు ఒకే రోజు పరీక్ష నిర్వహించనున్నారు. బయాలజీ పరీక్షలో విద్యార్థులు ఒకే సమయంలో రెండు విడివిడి సమాధాన పత్రాలలో బోటనీ మరియు జువాలజీకి సంబంధించిన సమాధానాలు రాయాల్సి ఉంటుందన్నారుగత సంవత్సరాలతో పోలిస్తే భిన్నంగా, IPE-2026 పబ్లిక్ పరీక్షలను ముందస్తుగా ఫిబ్రవరి 23 నుంచి మార్చి 21 వరకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. దీని వల్ల ఫలితాలను త్వరగా ప్రకటించి తదుపరి విద్యా ప్రణాళికలను సమయానుకూలంగా అమలు చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ విప్లవాత్మక మార్పులపై విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులకు స్పష్టత కల్పించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి, అనంతపురం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం. వెంకటరమణ నాయక్ , మంగళకర విద్యాసంస్థల చైర్మన్ సురేష్ కుమార్ , జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొని నూతన సిలబస్, పరీక్షా విధానంపై పూర్తి అవగాహన పొందారు. ఈ మార్పులు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

# రామగిరిలో సైన్స్ ఫేర్

రామగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈఓలు

మండలంలోని రామగిరి ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఫేర్ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ నమూనాలను ఎంఈఓలు సూర్యప్రకాష్, శ్రీనివాసులు పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాల గురించి వివరాలు తెలియజేశారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు వారి విజ్ఞానాన్ని ఉపయోగించి ఈ నమూనాలను తయారు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వందేమాతరం ఆకారంలో విద్యార్థులు

రామగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



వందేమాతరం ఆకారంలో విద్యార్థులు

మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో వందే మాతరం 150వ సంవత్సరాలు పూర్తి చేస్తున్న సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వందేమాతరం గీతాన్ని 1882లో భంకింగ్ చంద్ర చటర్జీ రచించారన్నారు. రామగిరిలోని షిరిడ్డసాయి విద్యానికేతన్‌లో వందేమాతరం ఆకారంలో విద్యార్థులు ప్రదర్శించారు. ఈ గీతం వల్ల స్వాతంత్ర్య ఉద్యమంలో ఐక్యత, దేశభక్తి వెల్లివిరిశాయని ఉపాధ్యాయులు, విద్యార్థులకు తెలియజేశారు. వందేమాతరం గీతం గురించి ప్రతిపదానికి అర్థాన్ని తెలియజేస్తే ఆ గేయం ప్రాముఖ్యతను వివరించారు. 1875 నవంబర్ 7న ఈ గీతం ప్రారంభమై నవంబర్ 7-11-2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏడాదిపాటు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఆదినారాయణ యాదవ్‌కు ఘన నివాళులు

సోమందేపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఆదినారాయణ యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న యాదవ సంఘం నాయకులు

మండలంలోని మధుర నగర్ నివాసి ఆదినారాయణ యాదవ్ గురువారం సాయంత్రం పరమపదించారు వారి స్వగృహం వద్దకు చేరుకొని ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు వారి కుటుంబానికి యాదవ సంఘం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని నింపాలని భగవంతుడని ప్రార్థిస్తూ ఆదినారాయణ యాదవ్ కోల్పోవడం చాలా బాధాకరమని మంచి వ్యక్తి మంచి సాన్నిహిత్యంతో ప్రతి ఒక్కరిని పలకరించేవాడని గుర్తు చేసుకున్నారు ఈసందర్భంగా మండలం యాదవ సంఘం గౌరవ సలహాదారులు జిపి నరసింహులు యాదవ్, అధ్యక్షులు మహేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు శివ శంకర్ యాదవ్, మాజీ కోశాధికారి ధను యాదవ్, యూత్ ప్రచార కార్యదర్శి నాగరాజు యాదవ్, రాజగోపాల్ యాదవ్, ఉపేంద్ర యాదవ్ , డీలర్ రమేష్ యాదవ్ ,విజయ్ యాదవ్ ఉన్నారు

# మండలస్థాయిలో అధికారులకు ఒక్క రోజు శిక్షణ

బత్తలపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

బత్తలపల్లి మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం మండలస్థాయి అధికారులకు ఒక్క రోజు శిక్షణా. కార్యాక్రమాన్ని రాష్ట్రస్థాయిలో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ శిక్షణకు మండలస్థాయిలో అధికారులు హాజరయ్యారు. వీరుశిక్షణలో తెలుసుకున్న అంశాలను శనివారం మండలంలోని అధికారులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ఈ శిక్షణకు మండలంలోని అందరూ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, సర్వే అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు. గ్రామ రెవెన్యూ అధికారులు శిక్షణకు హాజరు కావాలన్నారు. వారికి ఓఎస్ఆర్(ఓన్ సోర్స్ రెవెన్యూ ఆఫ్ గ్రామ పంచాయతీలు అప్ గ్రేడింగ్ టెక్నాలజీఫై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

సోమందేపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త



గర్భిణి మహిళలకు అన్నదానం చేస్తున్న వైసిపి శ్రేణులు

వైసీపీ పార్టీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం ఈ నెల 21 న జరగనుంది, ముందస్తుగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు అన్నదానం చేశారు ప్రభుత్వ వైద్యశాలలో పట్టణ ఉపాధ్యక్షుడు గట్ట మంజు ఆధ్వర్యం లో,ప్రభుత్వ వైద్యురాలు ఆయేషా బేగం,కన్వీనర్ గజేంద్ర, జడ్పీటీసీ డీసీ అశోక్,వైస్ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి,పట్టణ అధ్యక్షుడు గోవిందమ్మగారి శ్రీనివాసులు, ఇమామ్ వలి,నాగమణి సమక్షంలో గర్భిణీలకు అన్నదానం చేస్తూ,ముందుగా కాబోయే అమ్మల సమక్షంలో జగన్ పేరున కేకు కట్ చేసి జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కాబోయే అమ్మలకు పౌష్టిక ఆహారం అందించారు,ప్రతి ఒక్కరి బాగు కోరే జగనన్న బాగుండాలని,మా నాయకుడు జగన్ కు మీ ఆశీసులు కావాలని గర్భవతులు కోరారు వైసిపి శ్రేణులు,ఈ సందర్భంగా కాబోయేఅమ్మలకు అన్నం,పప్పు,రసం,మజ్జిగ,కోడి గుడ్డు,పాయసం, లడ్డూ, తాలింపు తదితర వాటిని వడ్డించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వైద్యాధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు...

# పేకాటరాయుళ్ల గుట్టు రట్టు10మంది అరెస్ట్

6 ద్విచక్రవాహనాలు 4860రూ నగదుస్వాధీనం

శెట్టూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేసిన దృశ్యం

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు డీఎస్పీ. రవి బాబు, సిఐ.నీలకంఠేశ్వర్ పర్యవేక్షణాలో మండల పరిధిలోని ఐదుకల్లు గ్రామ శివారులో 10మంది పేకాటరాయుళ్లను పియస్ఐ.నరసింహారెడ్డి అరెస్ట్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 02;00గంటల సమయంలో పేకాట స్థావరాలపై స్థానిక పోలీస్ సిబ్బంది మెరుపు దాడి చేశారు.ఇందులో10మందిని అరెస్ట్ చేసి 4860 రూపాయలు 6ద్విచక్రవాహనాలనుస్వాధీనం చేసుకొని వారిపై కేసునమోదు చేసినట్లు పియస్ఐ.నరసింహారెడ్డితెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 15వ ఆర్థికసంఘం నిధుల ద్వారా సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తాం

## ప్రజాదర్బార్ లో పరిటాలశ్రీరామ్



ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరిస్తున్న పరిటాలశ్రీరామ్

ధర్మవరంటౌన్, డిసెంబరు 19 ప్రభాతవార్త

15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నియోజ కవర్గంలో అవసరం ఉన్న చోట సీసీరోడ్ల డ్రైనేజీలను నిర్మిస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. పట్టణంలోని ఎర్రగుంట టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పరిటాలశ్రీరామ్ కు తమ సమస్యలు చెప్పుకుని అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరితో ఆయన ఓపిగ్గా మాట్లాడి వారి సమస్యలను విన్నారు. పట్టణం, రూరల్ ప్రాంతాలలో రెవిన్యూసమస్యలను శ్రీరామ్ దృష్టికి తెచ్చారు. కొంతమంది వ్యక్తిగత సమస్యలను కూడా వినతుల రూపం లోపరిటాలశ్రీరామ్ కు అందజేశారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారమయ్యేలా అధికారులతో మాట్లాడారు... మరికొన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కారమయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీనాయకులు, కార్యకర్తలతోసమావేశం నిర్వహించారు. పట్టణంలోని పలు కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీల సమస్యల అధికంగా ఉందని కార్యకర్తలు చెప్పగా 15వ ఆర్థికసంఘం నిధులు ద్వారా యుద్ధప్రాతిపదికన వాటిని నిర్మించేలా చూస్తామన్నారు. అత్యవసర కాలనీల్లో కొత్తగా డ్రైనేజీలు కూడానిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమతంకాటమయ్య, చింతలపల్లిమహేశ్ చౌదరి,పణికుమార్, నాగూర్ హుస్సేన్, సంధారాఘవ, పురుషోత్తం గౌడ్, భీమనేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లిషరీఫ్, జింకా పురుషోత్తం,మాదవరెడ్డి, నాయకులు చట్టాలక్ష్మీనారాయణ, గవ్వల నారాయణస్వామి,కరెంటు ఆది, సీబీఎన్ రామకృష్ణ,రాంపురంశీన, గంగారపురవి, ధనుంజయనాయుడు, చిలకల ఫక్రుద్దీన్, కేశగాల్ల శీన,మహబూబ్,మేకలలోకేష్,హేమరాజు, కామ్లే శివకుమార్, వెంకటనారాయణ, పాల్గొన్నారు.

# నేడు అమరాపురంలో హిందూ సమ్మేళనం

అమరాపురం డిసెంబర్ 19 ప్రభాతవార్త





అధ్యక్షులు శివకుమార్ గౌడ్ ,కమిటీ సభ్యులు పీఎం చంద్రశేఖర్ దృశ్యం

మండల కేంద్ర మైన అమరాపురం శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల ఆవరణ మునందు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు మరియు హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులు ఎ. ఎం. శివకుమార్ గౌడ్, కమిటీ సభ్యులు పీఎం చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ క్షేత్ర సిద్ధరబిట్ట వీరభద్ర శివాచార్య స్వామీజీ, పావగడ రామకృష్ణ సేవాశ్రమం పీఠాధిపతులు జపానంద్ స్వామీజీ, ప్రధానవక్తగా బెంగళూరు ఎన్ తిప్పేస్వామిలు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కావున హిందూ సోదరులు తమ కుటుంబ సభ్యుల సమేతంగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు పేర్కొన్నారు. అమరాపురం పట్టణంలోని ఆర్యవైశ్య సమాజానికి చెందిన వర్తకులు తమ దుకాణాలను నేడు స్వచ్ఛందంగా బంద్ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**సేవకులకు , అవసరతలో ఉన్న వారికి నిత్యావసర సరుకుల పంపిణీ**



పాస్టర్లు కు అవసరతలో ఉన్న వారికి నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోనబావి గ్రామంలో దేవుని కృపలో సువార్తమ్మ పిలిప్పీ లేటు స్వగృహమునందు శుక్రవారం షాలేము ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలలో చేరివచ్చిన సేవకులకు మరియు అవసరతలో ఉన్న వారికి బియ్యం ప్యాకెట్ మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది హైదరాబాద్ ప్రాంతం దైవజనులు సత్యం క్రీస్తోస్త కాన్ఫరెన్స్ ద్వారా శుభములు చెప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు దేవుని కృపలో వారు ప్రోత్సహించి సహకరించినారు దేవుని కృపలో సెమీ క్రిస్మస్ శుభ సందర్భంగా భాగంగా దైవజనులు యాకోబు మాట్లాడుతూ క్రిస్మస్ శుభములు తెలియజేస్తూ యేసుక్రీస్తు జననము గూర్చిన మాటలను తెలియజేశారు యేసుక్రీస్తు పాపం లేకుండా జన్మించి పాపం లేకుండా జీవించి పాపం లేకుండా మరణించి తిరిగి లేచాడని సత్యాన్ని గురించి తెలియజేశారు అంతేకాకుండా దేవుని కుమారుడు యేసుక్రీస్తు ప్రభువు తగ్గించుకొని పశువుల పాకలో జన్మించాడు యేసుక్రీస్తు పరిశుద్ధ జననము వలన లోకానికి శాంతి సమాధానము వచ్చినదని దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడు అంటూ బోధించాడు దేవుడు జాలి దయ కనికరము కలిగిన వాడు అని యేసుక్రీస్తు బోధను వివరించారు ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు తదనంతరం క్రిస్మస్ శుభ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజం యేసుక్రీస్తు పరిశుద్ధ జననము స్మరించుకొని సంతోషముతో రానున్న క్రిస్మస్ వేడుకలకు శ్రద్ధ భక్తులతో సిద్ధపడుతున్నారని, యేసుక్రీస్తు ప్రభువు లోకమునకు వెలుగును, శాంతి ని , తెచ్చాడని, శాంతి సమాధానము అందరికి కలుగుజేయు విదముగా ప్రార్థనలు చేయాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ జాన్ పాల్ జాన్సన్ డేవిడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో సమూయేలు చందు ఇస్సాకు తిమోతి దేవిడ్ పాల్ గోనబావి సువార్తమ్మ పిలిప్పిలేట్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అధికారుల తనిఖీ

## పర్సనల్ బ్రాంచ్లో తనిఖీ నిర్వహించిన అధికారులు..

గుంతకల్ రైల్వే, డిసెంబర్ 19 ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్ పర్సనల్ బ్రాంచ్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు తలిఖీలు చేపట్టారు. సెటిల్మెంట్ సెక్షన్లో గత సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఫైళ్ల గురించి ఆరాతీసిన్నట్లు సమాచారం. రైల్వేలో ఉద్యోగం నుంచి బహిష్కరణకు గురైన ఉద్యోగుల బకాయిల గురించి వారికి చెల్లించిన బత్తాయిలు మరియు రైల్వే కి రావాల్సిన బకాయిలు గురించి ఆరా తీసినట్లు సమాచారం. మరికొన్ని ఫైళ్లను కూడా తనిఖీ చేసినట్లు చర్చించినట్లు సమాచారం.

# విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయడానికే సైన్స్ ఫెయిర్

-మండల విద్యాధికారులు హెచ్.ఈశ్వరప్ప, పి.రమాదేవి

-సైన్స్ ఫెయిర్‌లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టులు

ఉరవకొండ, డిసెంబరు 19 ప్రభాతవార్త



విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప



బాలికలు తయారు చేసిన ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎంఈవో-2 పి.రమాదేవి

విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలు, సృజనాత్మకతను వెలికి తీయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సైన్స్ ఫెయిర్‌ను నిర్వహిస్తోందని మండల విద్యాధికారులు హెచ్. ఈశ్వరప్ప, పి. రమాదేవి అన్నారు. పట్టణంలోని ఎస్. కె. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలస్థాయి సైన్స్ ఫెయిర్ జరుగగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకొని ఆలోచింపజేశాయి. ఈ విజ్ఞాన ప్రదర్శనలో వ్యక్తిగత విభాగంలో 'ఆరోగ్యం మరియు పరిశుభ్రత' అంశంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎస్.శ్రావణి విజేతగా నిలిచింది. బృంద విభాగంలో 'సుస్థిర వ్యవసాయం' అనే అంశంలో ఎస్ఎల్ఎన్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు సి.అక్షయ, వి.హర్షిక మొదటి స్థానంలో నిలిచారు. 'వ్యర్థాల నిర్వహణ' అంశంలో ఉరవకొండ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థినులు రుక్సాన, రగన్య, ఉపాధ్యాయుల విభాగంలో ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన లెక్కల ఉపాధ్యాయుడు ఎ.చంద్రశేఖర్ విజేతగా నిలిచారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

-ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో శవ పరీక్షలు

ఉరవకొండ, డిసెంబరు 19 ప్రభాతవార్త



చికిత్స పొందుతూ మృతి చెందిన హరిజన చిట్టెమ్మ

ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం పాత కడమలకుంట గ్రామానికి చెందిన హరిజన చిట్టెమ్మ (49) అనే మహిళ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిందని వజ్రకరూరు పోలీసులు తెలిపారు. ఈనెల 15న చిట్టెమ్మ వరికోత యంత్రంలో చీర ఇరుక్కొని గాయపడిందన్నారు. ఈక్రమంలోనే ఆమె గుంతకల్లు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆమె మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇక్కడ శవ పరీక్షలు నిర్వహించారు. మృతురాలికి భర్త లక్ష్మన్న, ఇద్దరు పిల్లలు ఉన్నారని పోలీసుల ద్వారా తెలిసింది.

**తాడేపల్లి నిర్వహించిన సమావేశానికి హాజరైన..**

# వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్

-పార్టీ బలోపేతానికి క్రియాశీలక పాత్ర పోషించాలన్న సజ్జల

ఉరవకొండ, డిసెంబరు 19 ప్రభాతవార్త



పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డితో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ జిల్లాల ప్రధాన కార్యదర్శులు, వివిధ విభాగాలతో నిర్వహించిన అవగాహన సమావేశానికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అశోక్‌కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి, పూడి శ్రీహరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు టి.జె.ఆర్.సుధాకర్‌బాబు, లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి హాజరై పలు సూచనలు చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకు జిల్లా ప్రధాన కార్యదర్శులంటే జిల్లాలో కమాండర్ లాంటి వారని పార్టీ పునాదులు బలంగా నిర్మించడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల గొంతుకగా వైఎస్సార్‌సీపీది ప్రజాపక్షం అని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కూటమి ప్రభుత్వంపై ఏడాది నుంచే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు, భయోత్పాతాలను ఇదివరకటి తరహాలోనే ధీటుగా ఎదురొ్కందామని పిలుపునిచ్చారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా తమ్మరాజు

కనేకల్లు డిసెంబర్ 19 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు

కెవిస్ బాబు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ మండల కేంద్రం నందు శనివారం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా తమ్మరాజు ఉపాధ్యక్షులుగా ఏ జైపాల్ ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ సంయుక్త కార్యదర్శిగా బసవరాజు ట్రెజరర్ గా అనిల్ కుమార్ వీరితోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తమ్మ రాజు మాట్లాడుతూ కేవిస్ బాబు ఎమ్మార్పీఎస్ స్థాపించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ మాదిగ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి నాగరాజు మా మీద నమ్మకంతో మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వారి వెంట ఉండి పోరాడేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# ఐదు మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

కంబదూరు ,డిసెంబర్ 19, ప్రభాతవార్త



పేకాట రాయుళ్ల అరెస్ట్ ను మీడియాకు చూపుతున్న పోలీసులు

కంబదూరు మండల పరిధిలోని పాళ్యారు, వెంకటంపల్లి చెరువు సమీపంలో పేకాట ఆడుతున్న ఐదు మంది పేకాటరాయుళ్ళను అరెస్ట్ చేసినట్లు ఎస్సై లోకేష్ శుక్రవారం మీడియం తెలిపారు. నిందితుల వద్ద నుంచి 4 సెల్ ఫోన్లు, రూ.20,600 నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఎస్పీ జగదీష్, డీఎస్పీ రవిబాబు ఆదేశాలతో పేకాట , జూదం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ గట్టి నిఘా ఉంచిందని ఎస్సై లోకేష్ తెలియజేశారు. ఈ దాడుల్లో ట్రైనీ ఎస్సై లోకేష్ తదితరు సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల్లో "పచ్చ"ని అభివృద్ధి కోసం... సిమెంట్ రోడ్లతో నాంది

- దాసిరెడ్డిపల్లి తండాలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ
- పనులు ప్రారంభించిన...కాంట్రాక్టర్, టిడిపి నేత నిమ్మల శ్రీధర్

గోరంట్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త



భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్న నిమ్మల శ్రీధర్

రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం ఎగువగంగంపల్లి పంచాయతీ పరిధిలోని దాసిరెడ్డిపల్లి తాండా గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ పథకం క్రింద 4 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం కొరకు మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్, డైరెక్టర్ సోము, మాజీ సర్పంచు నరేష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్, నిమ్మల చంద్ర, జీనం నరేష్ మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంత గ్రామాల్లో సైతం ప్రతి వీధిలోను సిమెంట్ రోడ్లు ఉండాలన్న మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు స్థానిక మండల నాయకులు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యమైన రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు వాసునాయక్, అంజినాయక్, గంగంపల్లి రుద్రప్ప, చంద్రశేఖర్, రవి, గంగాద్రి, శ్రీనివాసులు, సుభహాన్, బాషా, హరిదత్తు, కొండ్రెడ్డిపల్లి శ్రీనివాసులు, రవి, గోపిదేవరపల్లి కిష్టప్ప, రామాంజి, సోము, దిగువగంగంపల్లి మల్లికార్జున, దివాకర్, దిగువగంగంపల్లి తాండా రామనాయక్, జితేంద్రనాయక్, సక్రునాయక్, కృష్ణనాయక్, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఏడిఈ నాగేంద్ర

పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏడిఈ నాగేంద్ర శుక్రవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఆలూరు రోడ్డులోని సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9.30 నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. సబ్ స్టేషన్ పరిధిలోని భాగ్యనగర్, మోదినాబాద్, బెంచ్ కొట్టాల, రాజీవ్ కాలనీ, ఆచారమ్మ కొట్టాల, టీఎన్‌టీ కాలనీ, ప్రశాంత్‌నగర్, ఆదర్శనగర్, ద్వారకానగర్, సిఐటియు కాలనీలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. అలాగే మార్కెట్ యార్డ్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. రాజేంద్రనగర్, 60 అడుగుల రోడ్డు, ఎస్ఎన్ పేట, కథలగేరి, ఆర్టీసి బస్టాండు ఏరియా, నాగప్ప కాలనీ, మస్తాన్‌వలి దర్గా తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# అంగన్‌వాడి కార్యకర్తలకు సెల్‌ఫోన్లు పంపిణీ

గుత్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన దృశ్యం

సాంఘిక సంక్షేమ శాఖ గుత్తి ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం అంగన్‌వాడి కార్యకర్తలకు 5జి సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జక్కలచెరువు, నాగసముద్రం సెక్టార్ల పరిధిలో ఉన్న అంగన్‌వాడి కార్యకర్తలకు సూపర్‌వైజర్లు షాహిదా, దస్తగిరిమ్మ, పద్మలు సెల్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సాంకేతికతను వినియోగించుకుని అంగన్‌వాడి కార్యకర్తలు తమ కార్యకలాపాల నిర్వహణలో వాటిని డిజిటల్ సేవల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ధర్నా



మున్సిపల్ వర్కర్లు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నెల్లూరులో మున్సిపల్ కార్మికుల పట్ల పోలీసులు చేసిన లాఠీ చార్జ్‌ను నిరసిస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా సమస్యలపై పోరాడే కార్మికుల పట్ల దారుణంగా దాడి చేయడం అమానుషమని మండిపడ్డారు. తక్షణమే పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ, రమేష్, మల్లేష్, రామాంజనేయులు, మహేష్, సుంకన్న, బాలరంగన్న, ఈశ్వరయ్య, హరి, రాజా, మురళి, రాజకుమార్, రవి, శేఖర్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు 11 మంది విద్యార్థులు ఎంపిక

లేపాక్షి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన వారితో ఉపాధ్యాయులు

లేపాక్షిలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో జిల్లాకు 11 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ నాగరాజు తెలిపారు. సైన్స్ ఫెయిర్‌లో సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులు, హరిత శక్తి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత తదితర విషయాలపై సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రదర్శించడం జరిగిందన్నారు. వారిలో జిల్లా స్థాయికి నవ్య, నాని, కీర్తన, రామచంద్రన్, నరహరి, లేఖన, సౌమ్య, నీరజ, యశ్వంత్, జగన్‌నాయక్, హర్షిని ఎంపికయ్యారు. శనివారం బుక్కపట్నం డైట్ కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థులు తమ గైడ్‌తో పాటు హాజరుకావాలని ఎంఈఓ తెలిపారు.

